స్థలం విషయంలో వివాదం

సెల్ఫీ వీడియో తీసుకుని వ్యక్తి ఆత్మహత్య

మృతుడు శ్రీనివాస్ గౌడ్(ఫైల్)

బోరబండ,డిసెంబర్ 7: ఇంటి స్థలం విషయంలో కొంతమంది తనను వేధిస్తున్నారంటూ సెల్ఫీ వీడియో తీసిన ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన బోరబండ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే..సాయిబాబానగర్‌కు చెందిన శ్రీనివాస్‌గౌడ్(50), బావ వెంకటేశ్ గౌడ్‌లు స్థానికంగా కేబుల్ నడిపించేవారు. ఆయన ఇంటి స్థలంలో ఇద్దరు చెల్లెళ్లు ఉండేవారు. ఏడేండ్ల క్రితం వెంకటేశ్ గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా ఆ స్థలంలో కొంత భాగాన్ని కుటుంబ సభ్యులు.. రాజు అనే వ్యక్తికి అమ్మేందుకు అగ్రిమెంట్ చేశారు. కాగా.. కొన్నాళ్ల తర్వాత ఈ స్థలం విషయంలో వివాదం చోటుచేసుకోవడంతో రాజు కోర్టును ఆశ్రయించాడు. అప్పటినుంచి ఈ స్థలం విషయంలో వెంకటేశ్ గౌడ్ కుటుంబంతో పాటు రాజు, తదితరులకు వివాదం కొనసాగుతుంది. అయితే కోర్టు బయట వ్యవహారాన్ని సెటిల్ చేసుకుందామంటూ ఇరువర్గాలు ఇటీవల ప్రయత్నాలు ప్రారంభించారు. దీనిలో భాగంగా తాము వేసిన కేసును విత్‌డ్రా చేసుకునేందుకు కొంత డబ్బు ఇచ్చేలా పెద్దమనుషుల మధ్యన ఒప్పందం కుదిరింది. ఇదే విషయంపై శ్రీనివాస్ గౌడ్‌కు, పెద్దమనుషులుగా ఉన్న ప్రశాంత్, సాయిచరణ్‌ల మధ్య వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత శ్రీనివాస్‌గౌడ్ తన ఇంట్లో ఉరేసుకు ని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన చావుకు కారణం ప్రశాంత్, రాజు, సాయిచరణ్ అం టూ సెల్ఫీ వీడియో తీయడంతో పాటు సూసైడ్‌నోట్ రాశాడు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు నమోదు చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిలో ఇద్దరు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నకిలీపత్రాలతో రిజిస్ట్రేషన్‌కు యత్నం..

అనుమానించి ప్రశ్నించిన సబ్‌రిజిస్ట్రార్.. పోలీసులకు ఫిర్యాదు

దుండిగల్, డిసెంబర్ 7: నకిలీ పత్రాలు సృష్టించి భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులు అడ్డంగా దొరికిపోయారు. చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఆర్ఓ క్రయవిక్రయదారులను ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెప్పడంతో అవి నకిలీగా తేలింది. దీంతో సూరారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు, కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ తెలిపిన వివరాల ప్రకారం...గండిమైసమ్మ-దుండిగల్ మండలం, మల్లంపేట్‌లోని సర్వేనంబర్ (ప్రైవేట్) 286పార్ట్, ప్లాట్ నంబర్ 20కు సంబంధించిన 200 గజాల స్థలానికి నకిలీ దస్తావేజులు సృష్టించిన ఏపీలోని తాడేపల్లి గూడెంకు చెందిన నాగేశ్వర్‌రావు.. దానిని బాచుపల్లికి చెందిన హన్మంత్‌శ్రీనివాస్‌కు విక్రయిస్తున్నట్లు శనివారం సూరారంలోని కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చారు. రిజిస్ట్రేషన్ చేస్తున్న సమయంలో సబ్‌రిజిస్ట్రార్ అశోక్ దస్తాలను పరిశీలిస్తుండగా అనుమానం వచ్చింది. దీంతో ఆయన స్థలవిక్రయదారు నాగేశ్వర్‌రావు, కొనుగోలు దారుడు శ్రీనివాస్‌ల ఆధార్‌కార్డులను పరిశీలించగా నకిలీవని తేలింది. దీంతో ఇద్దరిని కార్యాలయ సబ్బంది గట్టిగా నిలదీయగా పొంతనలేని సమాధానాలు చెప్పడంతో పాటు నకిలీదస్తావేజులు సృష్టించినట్లు గుర్తించారు. వెంటనే నాగేశ్వర్‌రావు,శ్రీనివాస్‌లను సూరారం పోలీసులకు అప్పగించిన సబ్‌రిజిస్ట్రార్ లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వీరివెనక ఎవరైనా ఉన్నారా..?ఎన్నాళ్లుగా ఈ దందా సాగుతుంది.. అనే విషయాలపై పోలీసులు కూపీ లాగుతున్నారు. కాగా సాక్షులుగా వచ్చిన మరో ఇద్దరు వ్యక్తులు గొడవ జరుగుతున్న సమయంలో అక్కడి నుంచి పారిపోయినట్లు తెలుస్తుంది.

ఒడిశా నుంచి గంజాయి రవాణా..

శామీర్‌పేటలో 26 కిలోలు పట్టివేత

ఏడుగురు సభ్యుల ముఠా అరెస్టు

వివరాలు వెల్లడించిన ఏసీపీ రాములు

ప్రెస్‌మీట్‌లో వివరాలు వెల్లడిస్తున్న పేట్‌బషీర్‌బాగ్ ఏసీపీ రాములు, చిత్రంలో సీఐ శ్రీనాథ్

శామీర్‌పేట, డిసెంబర్ 7 : ఒడిశా నుంచి నగరానికి తరలిస్తున్న గంజాయిని శామీర్‌పేట పోలీసులు పట్టుకున్నారు. ఏడుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకుని, వారి నుంచి 26 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శనివారం శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పేట్‌బషీర్‌బాగ్ ఏసీపీ రాములు వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ ధూల్‌పేట్‌కు చెందిన అనికేశ్ సింగ్ పాతనేరస్తుడు. జైలులో ఏర్పడిన పరిచయంతో రాహుల్ ద్వారా ఒడిశా నుంచి గంజాయిని హైదరాబాద్‌కు తరలించి విక్రయించేందుకు పథకం వేశారు. ఇందులో భాగంగా ఒడిశా రాష్ట్రం, మల్కాన్‌గిరి జిల్లాకు చెందిన గంజాయి స్మగ్లర్ మీనాభాయిని ఫోన్‌లో సంప్రదించారు. కారులో గంజాయి తీసుకుని డ్రైవర్ నయన్‌దాస్, గీత మండల్, గీతమిస్త్రి, బాలికతో కలిసి హైదరాబాద్‌కు బయలుదేరి శామీర్‌పేట మండలానికి వచ్చారు. ఇక్కడ అనికేశ్ సింగ్, రోహిత్, రాజ్‌సింగ్, రాహుల్‌లు బైక్‌లపై ముందు వస్తుండగా కారు వెనకాల వస్తుంది. దీనిపై సమాచారం అందుకున్న మేడ్చల్ జోన్ ఎస్‌వోటీ, శామీర్‌పేట పోలీసులు శామీపేటలో కారును ఆపి తనిఖీ చేయగా దాదాపు రూ.13 లక్షల విలువ చేసే ఎండు గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. వెంటనే కారులో ఉన్నవారితోపాటు బైక్‌లపై ఉన్న మొత్తం ఏడుగురు సభ్యులను అదుపులోకి తీసుకుని, కారు, రెండు బైక్‌లు, నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం అందిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 18005996969కు సమాచారం ఇవ్వాలని ఏసీపీ కోరారు. సమావేశంలో సీఐ శ్రీనాథ్, డీఐ గంగాధర్, ఎస్‌వోటీ సీఐ శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎస్ఐలు హారిక, పరశురామ్, ధశరత్, సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి కేసులో 17 మంది అరెస్ట్

కీసర, డిసెంబర్ 7: గంజాయి కేసులో 17మందిని కీసర పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ వెంకటయ్య కథనం ప్రకారం.. కీసర మండలం, భోగారంలోని హోలీ మేరి ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో గంజాయి విక్రయిస్తున్న బిహార్‌కు చెందిన సమీర్, ఒడిశాకు చెందిన విష్ణు లను పోలీసులు పట్టుకున్నారు. విచారణలో స్నేహితుడు ఆకుల కిశోర్ అనే వ్యక్తి ద్వారా గంజాయిని విక్రయిస్తున్నట్లు తేలింది. అలాగే అదే ప్రాంతంలో మూడుచింతలపల్లికి చెందిన సాయికుమార్, సినిగల్ల చింటూలకు గంజాయి ఇవ్వడానికి సమీర్ కుమార్‌సిన్హా, ఆకుల కిశోర్‌లు వచ్చారు. పోలీసులు వారినీ పట్టుకున్నారు. వారి నుంచి 1కిలో 90గ్రాముల గంజాయి, మూడు ద్విచక్ర వాహనాలు, సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకొన్నారు. విచారణలో కీసరకు చెందిన ముద్దం సుందర్, అమ్ముల కల్యాణ్, గుంజా రాజేశ్, వేముల ప్రభు, ముద్దంగల సురేశ్, దండుగుల రాజేశ్, నర్సంపల్లికి చెందిన బండారు సాయికుమార్, తిమ్మాయిపల్లికి చెందిన వినయ్, తోకటి పరమేశ్, బాలు, భోగారంకు చెందిన పోగో సేమ్‌లను కూడా అరెస్టు చేశారు. ఈ గంజాయి కేసులో ప్రధానంగా ముగ్గురు వ్యక్తులను కోర్టుకు రిమాండ్ చేశామని, ఇంకా 14మంది వ్యక్తులను అరెస్టు చేశామని సీఐ వెంకటయ్య తెలిపారు.

ఫిట్‌నెస్ లేని వాహనాలపై వేటు

సిటీబ్యూరో, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ) : రోడ్డు సేఫ్టీ అవగాహనలో భాగంగా ఆర్టీఏ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం ఓవర్‌లోడ్‌తో వెళ్తున్న స్కూల్ బస్సులు, ఆటోలను తనిఖీ చేశారు. ఫిట్‌నెస్ లేని వాహనాలను గుర్తించి.. సీజ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల జరిగిన తనిఖీల్లో 12 స్కూల్ బస్సులు, 7 ఆటోలను సీజ్ చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని, తనిఖీలు కొనసాగుతాయని అధికారులు వెల్లడించారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి..

ఏఎన్‌బీ డైరెక్టర్ సందీప్ శాండిల్య

అవగాహన శిబిరంలో మాట్లాడుతున్న ఏఎన్‌బీ డైరెక్టర్ సందీప్ శాండిల్య

బన్సీలాల్‌పేట్, డిసెంబర్ 7 : విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో సహకారం అందించాలని తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు. గాంధీ మెడికల్ కళాశాల, ష విభాగం ఆధ్వర్యంలో శనివారం వైద్య విద్యార్థులకు అవగాహన శిబిరం నిర్వహించారు. గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సిహెచ్ఎన్.రాజకుమారి, గాంధీ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వాల్యా, డాక్టర్ రవిశేఖర్ రావు, ఎస్‌పీఎం విభాగం హెచ్ ఓడీ ప్రొఫెసర్ కోటేశ్వరమ్మలు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సందీప్ శాండిల్య.. దేశంలో, తెలంగాణలో డ్రగ్స్ బాధితుల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రతి ఏడాది ఒక లక్షా, పది వేల మంది డ్రగ్స్ వాడి, ఆరోగ్యంపాడై మరణిస్తున్నారని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయించినా, వినియోగించినా, వాడకాన్ని ప్రోత్సహించినా, నిల్వ ఉంచినా, తరలించినా చట్టప్రకారం నేరమని, అలాంటి వారికి జైలు శిక్షలు పడతాయని ఆయన హెచ్చరించారు. మత్తు పదార్థాలకు బానిసైతే జీవితం నాశనం అవుతుందని, కుటుంబ పరువు పోతుందని వివరించారు. టీజీఏఎన్‌బీ సూపరింటెండెంట్ సాయి చైతన్య మాట్లాడుతూ.. మెడికోలు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, అన్నారు. ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నా, విక్రయిస్తున్నా తమ టోల్ ఫ్రీ నంబర్ 1908కి గానీ, సెల్ నంబర్ 87126 71111కు గానీ ఫోన్ చేసి సమాచారం ఇ వ్వాలని అన్నారు. ఈ శిబిరంలో గాంధీ వైద్య కళాశాల ఎస్‌పీఎం విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వేణు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ప్రఫుల్, డాక్టర్ సుస్మిత, ఎంపీహెచ్ఓ వేణుగోపాల్ గౌడ్, ట్యూటర్ నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రేటర్‌ను జల్లెడ పట్టండి..

డ్రగ్స్, అక్రమ మద్యం ఆనవాళ్లు కనిపించవద్దు

ధూల్ పేటను గంజాయి రహిత ప్రాంతంగా మార్చాలి

ఆబ్కారీ ఈడీ కమలాసన్‌రెడ్డి

సిటీబ్యూరో, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): రానున్న నూతన సంవత్సర వేడుకల్లో డ్రగ్స్, నాన్‌డ్యూటీపెయిడ్ మద్యం, అక్రమ విదేశీ మద్యం వినియోగం, సరఫరా జరగకుండా నగరాన్ని జల్లెడ పట్టాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి ఆబ్కారీ అధికారులను ఆదేశించారు. గంజాయి నిర్మూలనలో భాగంగా 'ఆపరేషన్ ధూల్‌పేట', నూతన సంవత్సర వేడుకలపై శనివారం నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో ఎక్సైజ్, లా అండ్ ఆర్డర్ పోలీసులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఆపరేషన్ ధూల్‌పేటలో భాగంగా ఆబ్కారీ, లా అండ్ ఆర్డర్ పోలీసులు కలిసి సంయుక్తంగా నిత్యం దాడులు జరపాలని సూచించారు. రానున్న నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో గ్రేటర్‌లో డ్రగ్స్, అక్రమ మద్యం ఆనవాళ్లు కనింపించకూడదని, ఆ దిశగా గ్రేటర్‌ను జల్లెడ పట్టాలని పోలీస్, ఆబ్కారీ అధికారులను ఈడీ ఆదేశించారు. ఈ సమావేశంలో సౌత్ నార్త్ జోన్ డీసీపీ జి.చంద్రమోహన్, ఆబ్కారీ జాయింట్ కమిషనర్ ఖురేషి, కేఏబీ శాస్త్రీ, అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రణవి, అదనపు ఎస్పీ భాస్కర్, ఆపరేషన్ ధూల్‌పేట ఇన్‌చార్జి అంజిరెడ్డి, డీఎస్పీలు శ్రీనివాసరావు, తిరుపతియాదవ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు ప్రణీత్‌రావు, మంగళ్‌హాట్ సీఐ మహేశ్, ఎస్ఐ అస్లమ్ పాల్గొన్నారు.

సైబర్ మోసాల కేసుల్లో 35లక్షల రికవరీ

సిటీబ్యూరో, డిసెంబర్ 7 (నమస్తే తెలంగాణ): సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడిన బాధితులకు సంబంధించి రెండు వేర్వేరు కేసుల్లో రూ.35లక్షలు రికవరీ చేయడమే కాకుండా బాధితులకు నగర సైబర్ క్రైమ్ పోలీసులు సొమ్మును రిఫండ్ చేశారు. వివరాల్లోకి వెళితే...నగరానికి చెందిన 28ఏండ్ల మహిళను మనీ లాండరింగ్ పేరుతో బెదిరించిన సైబర్ నేరగాళ్లకు బాధితురాలు లక్ష రూపాయలను వారు సూచించిన బ్యాంక్ ఖాతాలో జమచేసింది. తీరా మోసపోయినట్లు గ్రహించిన బాధితురాలు నగర సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టి.. నిందితుల బ్యాంక్ ఖాతాను ఫ్రీజ్ చేసి బాధితురాలి నుంచి మార్పిడీ చేసుకున్న లక్ష రూపాయలను రికవరీ చేశారు. అనంతరం కోర్టు ద్వారా బాధితురాలికి రిఫండ్ చేశారు.

మరో కేసులో 78ఏండ్ల విశ్రాంత ఉద్యోగిని సైబర్ నేరగాళ్లు మనీ లాండరింగ్ పేరుతో డిజిటల్ అరెస్టు చేసి, రూ.84లక్షలు తమ ఖాతాలోకి మార్పిడి చేయించుకున్నారు. తేరుకున్న బాధితుడు మోసపోయినట్లు గ్రహించి సైబర్‌క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన అధికారులు నేరగాళ్ళ ఖాతాలను ఫ్రీజ్ చేసి రూ.34లక్షలు రికవరీ చేశారు. అనంతరం కోర్టు ద్వారా బాధితుడికి సొమ్ము రిఫండ్ చేశారు.

వడ్డీ అడిగినందుకే చంపేశారు..

వ్యాపారి హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్టు

హయత్‌నగర్, డిసెంబర్ 7 : ఇటీవల జరిగిన వ్యాపారి హత్య కేసులో హయత్‌నగర్ పోలీసులు నలుగురు నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం ఇన్‌స్పెక్టర్ నాగరాజు గౌడ్ కేసు వివరాలను వెల్లడించారు. హయత్‌నగర్ డివిజన్‌లోని భాగ్యలత, అరుణోదయనగర్ కాలనీలో ఐతరాజు శంకర్, ఐతరాజు శేఖర్, పెద్దగాని సాయిలు ఒకే అపార్టుమెంట్‌లో ఉంటున్నారు. అన్నగల్ హయత్‌నగర్‌కు చెందిన భావన సాయి ప్రసన్నకుమార్ స్నేహితుడు. అదే అపార్టుమెంట్‌లో యాకలి కాశీరావు(37) కుటుంబంతో కలిసి ఉంటూ వడ్డీ వ్యాపారం నిర్వహించేవాడు. వారికి డబ్బులు వడ్డీకి ఇచ్చాడు. ఇటీవల ఇచ్చిన డబ్బులు అడుగుతున్నాడు. దీంతో ఎలాగైనా వ్యాపారిని చంపాలనుకున్నారు. ఈ క్రమంలో 3న ఆ నలుగురు ఫ్లాట్‌లో ఉండగా కాశీరావు డబ్బుల కోసం వచ్చాడు. శంకర్.. కాశీరావు మొహంపై పెప్పర్ స్ప్రే చల్లగా, శేఖర్, సాయిలు కాళ్లు పట్టుకున్నారు. ప్రసన్నకుమార్ వ్యాపారి చేతులు పట్టుకోగా శంకర్ సర్జరీ బ్లేడ్లతో గొంతుకోసి హత్యచేసి పరారయ్యారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు సీసీ పుటేజీల ఆధారంగా కేసు దర్యాప్తు చేపట్టి నలుగురు నిందితులను అరెస్టు చేశారు.

మద్యం మత్తు...అతివేగం..

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న బైక్

ఇద్దరు స్నేహితులు మృతి

కార్తీక్‌రెడ్డి(ఫైల్)

కుత్బుల్లాపూర్, డిసెంబర్ 7 : అసలే మద్యం మత్తు.. ఆపై అతివేగం, నిర్లక్ష్యంగా బైక్ నడుపుతూ రోడ్డు పక్కన విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ఇద్దరు మృత్యువాత పడ్డారు. ఈ సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గుండ్లపోచంపల్లి ప్రాంతానికి చెందిన దొంతరి కార్తీక్‌రెడ్డి(26) ప్రైవేట్ ఉద్యోగి. నెల్లూరు జిల్లా కేంద్రానికి చెందిన ఆరుద్ర అనిల్(21) గుండ్లపోచంపల్లిలో ఉంటూ డ్రైవర్ పని చేస్తున్నాడు. వీరిద్దరూ స్నేహితులు. శుక్రవారం రాత్రి వారిద్దరు కొత్త బుల్లెట్ ద్విచక్రవాహనంపై కొంపల్లిలోని సెంట్రల్ పార్క్‌లో ఉన్న స్నేహితుడు రాకేశ్ వద్దకు వెళ్లారు. ఆ రాత్రి ముగ్గురు కలిసి మద్యం సేవించారు. అనంతరం కార్తీక్‌రెడ్డి, అనిల్‌లు బైక్‌పై గుండ్లపోచంపల్లికి బయలుదేరారు. మార్గమధ్యలో క్రిష్ణట్రేడర్ స్టీల్ షాప్ సమీపంలోకి రాగానే అతివేగంతో ఉన్న బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి పడిపోయారు. సుమారు రాత్రి 1 గంట సమయంలో రాకేశ్.. వారు ఇంటికి వెళ్లారా, లేదా అని ఫోన్ చేశాడు. ఎంతకు లిఫ్ట్ చేయకపోవడంతో వెంటనే బైక్‌పై బయలుదేరాడు. గుండ్లపోచంపల్లి వద్ద రోడ్డుపై వారిద్దరు పడి ఉండడాన్ని గమనించారు. వెంటనే కార్తీక్ రెడ్డి తండ్రి నర్సింహారెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. గాయపడిన వారిని కొంపల్లిలోని శ్రీఖర ఆసుపత్రికి తరలించిగా కార్తీక్‌రెడ్డి అప్పటికే మృతి చెందగా, అనిల్‌ను మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.

సైబర్ నేరాల అదుపునకు ఆధునిక సాంకేతికత: డీజీపీ జితేందర్

బండ్లగూడ, డిసెంబర్ 7 : సైబర్ నేరాలను అరికట్టడంలో ఆధునిక సాంకేతికత ఎంతో అవసరం అని డీజీపీ డాక్టర్.జితేందర్ అన్నారు. శనివారం తెలంగాణ పోలీస్ అకాడమీలో సైబర్ షీల్డ్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో నేరాలను అరికట్టేందుకు పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకోవలసిన అవసరం ఉందన్నారు. సైబర్ నేరాలను ఎదుర్కొవడంలో సైబర్ షీల్డ్ ల్యాబ్ ఎంతో ఉపయోగపడుతుందన్నా రు. అనంతరం డీజీపీ.. ప్రీ ప్రమోషనల్ ట్రైనీలతో సమావేశం అయ్యారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్ట్, జాయింట్ డైరెక్టర్ మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్‌లు వెంకటేశ్వర్లు, నర్మద, తదితరులు పాల్గొన్నారు.

హిందూసంస్థల వెనక పాలకపక్షం హస్తం

ఎక్స్ వేదికగా కేంద్రంపై అసదుద్దీన్ ఒవైసీ తీవ్రవ్యాఖ్యలు

సిటీబ్యూరో, డిసెంబర్ 7(నమస్తే తెలంగాణ): మసీదుల కింద దేవాలయాలున్నాయని పేర్కొంటూ పిటిషన్లు పెరుగుతున్నాయని, పిటిషన్లు వేసిన ప్రతి సేన, పరిషత్, వాహిని వంటి హిందూసంస్థల వెనక పాలకపక్షం అదృశ్యహస్తం ఉందంటూ ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఆరోపించారు. దేశంలో 14శాతం ఉన్న జనాభా ఇటువంటి ఒత్తిళ్లను ఎదుర్కొంటుంటే ఏ దేశం కూడా సూపర్‌పవర్ కాలేదని వ్యాఖ్యానించారు. ఎక్స్ వేదికగా అసదుద్దీన్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ ప్రతి మసీదు కింద దేవాలయాలు ఉన్నాయంటూ హిందూ సంస్థలు ఆరోపిస్తున్నాయన్నారు. జాన్‌పూర్‌లోని అతలమసీదును అతల దేవి దేవాలయమంటూ స్వరాజ్ వాహిని అసోసియేషన్ ఆరోపిస్తూ కోర్టుకు ఫిర్యాదు చేసిన వ్యవహారంపై అసదుద్దీన్ ఎక్స్‌లో స్పందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-326609

GOLD FINANCE

★SLNS Jewellary Work: అన్ని బ్యాంకులు మరియు Pvt. Finance కంపెనీలలోని మీ Gold విడిపించి, ప్రస్తుత మార్కెట్ ధరకు కొనబడును. Ph: 6309617426. NT-339397

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326601

CHITS & DEPOSITS

★కపిల్ చిట్స్ (Since 45 years)లో 5 లక్షలు, 10, 25, 50 లక్షలు & 1 Crore చిట్స్ కలవు. 10 Months & 20 Months కమిట్‌మెంట్. ఫోన్: 8464919899. NT-326882

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మెడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-326901

మహాదేవ టూర్స్

★మహాదేవ టూర్స్: కాశీయాత్ర-17/02, 02/03, ముక్తినాథ్-14/03, చార్‌ధామ్-04/05. సంప్రదించండి @ 9676637578. NT-326611

PLOT FOR SALE

★కేవలం 2 లక్షలు 121 గజాల ప్లాట్. డాన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని మరియు అంజీరా మొక్కలతో @ నారాయణఖేడ్. 9182841420. NT-326810

LAND FOR SALE

★TCS ఆదిభట్ల, బొంగులూరు, కొంగర, తుమ్మగూడ ఏరియాలలో ప్లాట్లు, ల్యాండ్స్ కొనబడును, అమ్మబడును. TCS దగ్గరలో రెంటల్ హాస్టల్ బిల్డింగులు అమ్మబడును. డెవలప్‌మెంట్ సైట్లు కావలెను. SLN Realtors & డెవలపర్స్. Ph: 9949165733. NT-335192

FLAT FOR SALE

★Premium Residential Flats Ready @ Somajiguda 3 BHK, 2200 Sft., 95 yards UDS, E/F, Gym, Children Play, 2 Car Parks, 2 Minutes Metro & MMTS Trains. Ph: 7411588999. NT-326902

HOUSE FOR SALE

★Kompally Triplex New Villa. Gated Community Near NCL Cly. 238 Sq.Yds. 5BHK 3545 Sft., N/E-Int. Lift @ 3.60 Cr. Ph: 9440631039. NT-338969

★Alwal 244 / Sq.yds. @ 82 Lakh's only 2BHK Independent Old House with Car Parking, E/F, 30' Ft. Roads, Well Developed Colony. Ph: 7331183679 / 7893597609. NT-99232

★House for Sale @ Vanasthalipuram, Nr: Sampurna Theatre, 102 Sq.yds., G+1 INDP. House & Open Plots for Sale / Purchase. Ph: 7989369625. NT-326847

TRAINING

★ఫొటోషాప్ ఉపయోగించి అల్బం డిజైన్ చేయడం నేర్చుకోండి. మీ ఇంటివద్దనే ఉంటూ నెలకు 50 వేల నుండి లక్ష వరకు సంపాదించే వెడ్డింగ్ అల్బం డిజైనింగ్‌ను ఉపాధిగా చేసుకోండి. Ph: +91 7382075928. NT-339338

WANTED

jobs Apply Now!

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + ఫుడ్ + వసతి. స్టేషన్ నుండి లేదా గ్రామ సర్పంచ్ నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J.Murthy, 9849079995, 7386173670. NT-339207

★హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "BLUE DART" కొరియర్ సంస్థకు ''డెలివరీ బాయ్స్'' కావలెను. Own వెహికల్ + Driving Licence must. Contact: 7287866961. NT-339206

WANTED

★డ్రైవర్స్ హెవీ లైసెన్స్ 3 నుండి 5 సం॥ అనుభవం: మల్లాపూర్, నాచారం ఏరియాలో పని చేయుటకు Cont: 8019535482 / 9963721414. NT-338973

★Wanted Automobile Workshop Mechanics and Auto Electrician for Ashok Leyland (LcvS) Contact: 9848428771. NT-339204

★Door to Door హౌస్‌కీపింగ్ ప్రొడక్ట్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ (Female) కావలెను. జీతం: 15,000/- అల్వాల్, ఫోన్: 8500092558. NT-326904

★Wanted Boys Part Time 5.30 to 9.30 p.m. FDC Couriers, #245, 2nd Floor, CTC, Parklane, Sec-bad. 8074221028, 040-27894054. NT-99230

★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833. NT-326903_All

WANTED DISTRIBUTORS

★వ్యాపార అవకాశం: ఎలక్ట్రికల్ స్కూటీ/బైక్స్ కోసం డిస్ట్రిబ్యూటర్స్/డీలర్స్/మార్కెటింగ్ ఏజెంట్స్ (పార్ట్/ఫుల్ టైం) కావలెను. Ph: 8977703355. NT-337701

CHANGE OF NAME

★I, SREERAMOJU SWAPNA, R/o. 1-9-277/21, Adikmet, Ramnagar, Hyderabad-20, T.G. Changed My Surname as SWARNAKARI SWAPNA. NT-326846

★I, DUDYALA KAVITHA, W/o. Sri Dudyala Rama Chandram, R/o. H.No